క్లుప్తంగా

బార్ ఎన్నికల అధికారుల నియామకం



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ భవనంలో గురువారం అధ్యక్షుడు గంట విప్లవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కాగా 2023–24కు గాను ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా విజయలక్ష్మి, గట్టడి ఆనంద్‌ను నియమిస్తూ అధ్యక్షుడు గంట విప్లవ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్, చందర్, మధు, వీణ, భూపతిరెడ్డి, గంట సదానందం, బేతు జగదీష్, రుయ్యాడి రాజేశ్వర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



మాక్లూర్: మండలంలోని గుంజ్లి గ్రామంలో గురువారం రూ: 20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ గుండారం శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపు రంజిత్, తొగరి భూషన్, శివరామకృష్ణ, పండరి, కిరణ్, గంగాధర్, భూమన్నలు పాల్గొన్నారు.

కార్మికులు సంఘాలుగా ఏర్పడాలి

ఆర్మూర్‌టౌన్ : ప్రతి రంగంలో శ్రమను నమ్ముకుని పనిచేసే అసంఘటిత రంగ కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని ఏఐటీయూసీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి అరేపల్లి సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చాక కార్మికులను కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు సంఘాలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించాలని, ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయాలన్నారు.

కోతుల బెడదను నివారిస్తాం



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలో నెలకొన్న కోతులు బెడదను నివారిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అన్నారు. పట్టణంలో సరస్వతీ ఆలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్‌జైల్‌లో వద్ద కోతులను పట్టుకునేందుకు ఏర్పాటుచేసిన బోనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా కోతుల పట్టుకొని అడవి ప్రాంతంలో తరలిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రంగన్న, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

రవాణా చట్టాన్ని రద్దు చేయాలి



రుద్రూర్ : రుద్రూర్ మండలం సులేమాన్ నగర్ లో గురువారం ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన మోటార్ వాహన చట్టం ఆటో కార్మికుల పొట్ట కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ఆటో కార్మికులు సాయికుమార్, నాగరాజు, గౌస్, మహెబూబ్ ఖాజా, జలీల్, ఫయాజ్, శివ, అంజి తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవానికి ముస్తాబు



బాల్కొండ : మెండోరా మండలం నడికి తండాలోని జగదాంబ, సేవాలాల్ మహరాజ్ మందిరం 11వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. శుక్రవారం నుంచి వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని ఆయల కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వార్షికోత్సవ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శనివారం అన్నదానం, ఆదివారం ముగింపు ఉంటుందని పేర్కొన్నారు.

ఉద్యమానికి మద్దతివ్వండి

బోధన్ : బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం తాము చేపట్టిన ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బోధన్ న్యాయవాదులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించారు.

బకాయిల భారం తీరేనా?

- పన్నుల వసూళ్ల కోసం ఆర్మూర్ పట్టణంలో స్పెషల్ డ్రైవ్
- 66 శాతం మాత్రమే వసూలు
- మిగిలింది 15 రోజులే..



ఆస్తి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లో ఇంటి పన్ను వసూళ్ల ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. వందశాతం లక్ష్యం చేరుకోవడానికి కేవలం 15రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇప్పటివరకు 65 శాతం పన్నులు వసూలు చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు వసూలు చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 36 వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి పన్నులు చేస్తున్నారు. ఆర్మూర్‌లో మొత్తం 18,974 ఇళ్లు, వ్యాపార దుకాణాలున్నాయి. మున్సిపల్ డిమాండ్ రూ. 4,73,99,000 ఉండగా రూ. 3,10,39,000 వేలు వసూలు చేశారు. ఇంకా రూ. 1,63,60,000 వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం 66 శాతం ఆస్తి పన్నులు మాత్రమే వసూలయ్యాయి ఇంకా 36 శాతం పన్నులు వసూలు చేయాల్సి ఉంది. ఈనెలాఖరు వరకు 100 శాతం ఆస్తి పన్నులు చేయాలన్న లక్ష్యాన్ని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. పురప్రజలు ఆస్తి పన్నులు చెల్లిస్తే ఆర్మూర్ అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. గత రెండేళ్లకు పైగా ఆస్తి పన్ను పెండింగ్ ఉన్న ఇంటి యజమానులకు డేస్ట్రేస్ వారెంట్(రెడ్‌లేటర్) ఇస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అలాగే మున్సిపల్ సెక్షన్ 87వ యాక్ట్ ప్రకారం ఆస్తి జప్తు చేయడం జరుగుతుంది. ఆస్తి పన్నుల కోసం ఇంటి వద్ద వస్తున్న అధికారులకు పుర ప్రజలకు సహకరించి పన్నులు చెల్లించాలని అధికారులు కోరుతున్నారు.

వందశాతం వసూలు చేస్తాం..



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా వంద శాతం పన్నులు వసూలు పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకుంటాం. ప్రస్తుతం ఇంటి పన్నులపైనే అధికారులు దృష్టి సారించారు. పుర ప్రజలు సైతం సహకరిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాం.
– ప్రసాద్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

అటెన్షన్ ప్లీజ్..

బోరు బాగు చేయరూ..!



33వ వార్డులో మరమ్మతులకు నోచుకోని బోరు

పట్టణంలోని 33వ వార్డులో ఉన్న ఓటీ గల్లీలో బోరు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఎప్పుడైనా భగీరథ నీళ్లు రాని సమయంలో, ఇతర పనుల కోసం వేసవికాలం దృష్ట్యా ఈ బోరును బాగుచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. – ఆర్మూర్‌టౌన్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ప్రసాద్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్
ఫోన్ నంబర్ : 98499 04276

నవీపేట సంతల వేలం రద్దు



మాట్లాడుతున్న సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్

నవీపేట : మండల కేంద్రంలో ప్రతి శుక్ర, శనివారాల్లో నిర్వహించే వారాంతపు కూరగాయలు, మేకల సంతలకు ఇటీవల నిర్వహించిన వేలం పాటలను రద్దు చేస్తున్నట్లు సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్ గురువారం వెల్లడించారు. జీపీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 13న కూరగాయలు, మేకల సంతకు అధికారికంగా వేలం పాటలు నిర్వహించామన్నారు. మేకల సంతకు రూ. 55,16,000 వేలం రాగా, కూరగాయల సంతకు రూ. 16 లక్షల ఆదాయం వేలం వచ్చిందన్నారు. కానీ నిర్ణీత గడువులో నాలుగవ వంతు డబ్బులను చెల్లించాలనే నిబంధనను ఇరువురు పాటించలేదన్నారు. ఇరువురి రూ. లక్ష చొప్పున డిపాజిట్లు తిరిగి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ రెండు సంతలకు తిరిగి ఈనెల 17న వేలం వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ కరిపె మల్లేశ్, వార్డు సభ్యులు నవీన్‌రాజ్, కో ఆప్షన్ సభ్యులు ముస్తాక్, కార్యదర్శి రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: రుద్రూర్ జీపీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ అధ్యక్షతన తైబజార్ వేలం పాట ఏర్పాటు చేశారు. మస్లక్ (పశువధ) ఎం.డీ హబీబ్ రూ.63,500కు దక్కించుకున్నాడు. మార్కెట్ కనీస ధర రానందున వారంతపు సంత వేలంను శనివారానికి వాయిదా వేశారు. అసక్తిగల వారు పాల్గొనాల్సిందిగా జీపీ కార్యదర్శి గంగాధర్ కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జక్కుల భాస్కర్, జీపీ సిబ్బంది, వేలంపాట ఔత్సాహికులు పాల్గొన్నారు.



జోడో యాత్రను సక్సెస్ చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నుంచి చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను అన్ని వర్గాల ప్రజలు సక్సెస్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని పెర్కిట్‌లో గురువారం మాట్లాడారు. పెర్కిట్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు యాత్ర ప్రారంభమై ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్‌లో కార్నర్ మీటింగ్‌తో ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోలా వెంకటేష్, జిమ్మి రవి, అజ్జు, చిన్నా రెడ్డి, మీసాల రవి, హబీబ్, మహబూబ్ అలీ, బాల కిషన్, దినేశ్, పాషా, కిషోర్, అఫ్రోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'సొసైటీ అధికారులు వేధిస్తున్నారు'

ఎడపల్లి(బోధన్) : మండలంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జోడో యాత్ర సందర్భంగా 20 ప్యాకేజీ పనులు జరుగుతున్న చోట ఎడపల్లి సహకార సంఘానికి చెందిన ఎడపల్లి, ధర్మారం, ఠాణాకలాన్, ఒడ్డేపల్లి గ్రామాలకు చెందిన 50 మంది రైతులు ఆయనను కలిశారు. స్థానిక సొసైటీలో అధికారులు వేధిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సొసైటీ రైతుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని రేవంత్ రెడ్డి తరఫున టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ జెండాను ఎగరవేసిన రేవంత్ రెడ్డి పాదయాత్రగా బోధన్‌కు వెళ్లారు.

లక్కంపల్లి సెజ్ భూముల పరిశీలన



లక్కంపల్లి సెజ్‌ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నందిపేట్ (ఆర్మూర్) : పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా శుక్రవారం నందిపేట మండలం లక్కంపల్లి గ్రామంలో సెజ్‌ను సందర్శించడానికి వస్తున్న నేపథ్యంలో గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సెజ్ కి వచ్చి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నందిపేట మండలం లక్కంపల్లి గ్రామానికి 372 ఎకరాల భూమి కేటాయిస్తే బీజేపీ టీఆర్ఎస్ హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంట ఇంద్రుడు, డీసీసీ కార్యదర్శి దేగాం గంగారెడ్డి, పిప్పర సాయి రెడ్డి, యువజన నాయకులు మంద మహిపాల్ బైండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం





పచ్చలనడ్కుడలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాయకులు, మాక్లూర్ మండల కేంద్రంలో..

వేల్పూర్ : వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో రూ. 35 లక్షలతో నిర్మించే సీసీరోడ్ల నిర్మాణ పనులను మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమజమున, సర్పంచ్ ఏనుగు శ్వేత గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ లింబారెడ్డి, ఎంపీటీసీ నోముల గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సామ మహిపాల్, జైడి నాగధర్, గొల్ల భూమన్న, భైరి రవి, యేంగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఉప్లూర్‌లో..

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లో రూ. 30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు, రూ. 25 లక్షల నిధులతో చేపట్టే మురికి కాలువ నిర్మాణ పనులను సర్పంచ్ బద్దం పద్మ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్, ఎంపీటీసీ అనిల్, నాయకులు చిన్నారెడ్డి, రాజ్‌వీర్, మురళి, సదాశివ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

సీసీ రోడ్ల పరిశీలన

మాక్లూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కొనసాగుతున్న సీసీ రోడ్ల పనులను డీఆర్‌డీవో చందర్ నాయక్, ఎంపీపీ మాస్త ప్రభాకర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు.ఎంపీడీవోజే క్రాంతి, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాస్, ఎంపీ ఓటి శ్రీనివాస్, కాంట్రాక్టర్లు ఉన్నారు.

15వ ఫైనాన్స్ నిధులపై సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు

మాక్లూర్ : ఇప్పటివరకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధుల లావాదేవీలపై గురువారం ఎంపీపీ మాస్త ప్రభాకర్ తన చాంబర్‌లో ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. నాలుగేళ్ల కాలంలో ఇప్పటివరకు రెండుసార్లు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల వారిగా చేపట్టిన అభివృద్ధి పనుల విషయమై ఎంపీటీసీల ముందుంచారు. వచ్చిన కొన్ని ఆరోపణలకుగాను ఎంపీపీ మాస్త ప్రభాకర్ ఎంపీటీసీలకు వివరించి చెప్పారు. అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు కొందరు ఎంపీటీసీలకు గతంలో ఇచ్చామని, మిగితావి త్వరలోనే ఇప్పిస్తామన్నారు. పనులు కాకపోయిన ఎంబీ రికార్డులు పెట్టి డబ్బు తీసుకున్నారనే ఆరోపణతో స.హ చట్టం ద్వారా దరఖాస్తు చెట్టిన మదన్‌పల్లి ఎంపీటీసీకి నిధుల వివరాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీలందరూ ఏకతాటిపై ఉన్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జె క్రాంతి, ఎంపీటీలు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా జరగాలి



రుద్రూర్ : అభివృద్ధి పనులు నాణ్యతాయుతంగా చేపట్టాలని జెడ్పీటీసీ నరోజి గంగారాం అన్నారు. రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 10 లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ. 3 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ బాపూజీ లింగం, మాజీ ఎంపీటీసీ నర్సింలు, నాయకులు సురేందర్, స్వామి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



వేల్పూర్ : ఎస్సెస్సీ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వేల్పూర్ ఎంపీపీ భీమజమున పేర్కొన్నారు. గురువారం ఆమె అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. త్వరలో ఎస్సెస్సీ పరీక్షలు జరుగనున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బోజపల్లి సురేష్, తహసీల్దార్ రాజేందర్, ఎంపీడీవో కమలాకర్‌రావు, వైద్యాధికారి శరత్ చంద్ర, మండల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఆర్మూర్‌టౌన్ : టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ యువత జీవితాలతో ఆడుకుంటుందన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్‌చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పేపర్ల లీక్‌పై ఆందోళనకు దిగిన బీజేవైఎం కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని బీజేపీ, బీజేవైఎం నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు జెస్సు అనిల్, విజయానంద్, కౌన్సిలర్ సాయి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, కలిగోట ప్రశాంత్, ఉదయ్ గౌడ్, పులి యుగంధర్, బాసెట్టి రాజ్ కుమార్, కిరణ్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

■ దరఖాస్తుల ఆహ్వానం

బోధన్‌టౌన్(బోధన్): పారిశుధ్య పనుల్లో ప్రతిభ చాటిన మహిళల నుంచి మహిళా ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్–2023 అవార్డులకు స్వీకరణ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ కోరారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన చేశారు. ఘన వ్యర్థాల నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యక్తిగత, స్వయం సహాయక సంఘాలు, చిన్న తరహా సంస్థలు, సామాజిక మరుగు దొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చేతులతో కళావృత్తుల తయారీ, తడిచెత్త ద్వారా సేంద్రియ ఎరువుల తయారు చేయడం వంటి విభాగాల క్రింద కృషి చేస్తున్న మహిళలు ఈ అవార్డులకు అర్హులన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 22 వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవార్డుకు ఎంపికైన వారికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీన అవార్డులను అందజేస్తామన్నారు.

■ అధ్యాపకుల కోసం..

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బోధించడానికి మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ధనవేణి తెలిపారు. స్టాటిక్స్‌లో బోధించడానికి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీ 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 20లోపు ధ్రువీకరణ పత్రాలు కళాశాలలో సమర్పించాలని, 23న డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

ఎడపల్లి(బోధన్) : ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను జీవో నం.16లో చేర్చి రెగ్యులరైజ్ చేయాలని ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఏఎన్ఎంలు గురువారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర కోసం విచ్చేసిన రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో శైలజ, స్వరూప, విజయ, శశికల తదితరులున్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి



బస్టాండ్ ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లు

ఆర్మూర్‌టౌన్ : విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం అలవర్చుకోవాలని సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌యాదవ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం సిద్ధార్థ డిగ్రీ కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ తెయూ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవ పథకం ద్వారా ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రీజినల్ కోఆర్డినేటర్ సైదానాయక్, రవీందర్, సురేశ్, రాకేశ్‌గౌడ్, రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మంగి రాములు

పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మండలం చేపూర్ 63వ నెంబరు జాతీయ రహదారి పక్కన ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం నుంచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నందిపేట కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ గురువారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడానికి సంకల్పించిన ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందూర్ సాయన్న, ఉప సర్పంచ్ నడ్కుడ శ్రీనివాస్, ఎంపీటీసీ బాల నర్సయ్య, వీడీసీ అధ్యక్షుడు సాక్కం సంజీవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు సురేష్ రుక్మాజి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మీనుగు రాజేశ్వర్, పురోహితులు కిరణ్ కుమార్ శర్మ, కిరీటి కుమార్, శుభాంకర్ కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.